

# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం








సంపుటి : 3 | సంచిక : 365 | సెప్టెంబర్ 5 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-





**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 04**

తెలంగాణలోని పలు బస్టాండ్లలో ప్రయాణికుల అవసరాలను ఆసరాగా చేసుకుని కొన్ని దుకాణాల్లో ఎంఆర్పీ కంటే అధిక ధరలకు తినుబండారాలు, తాగునీరు, శీతల పానీయాలు తదితర వస్తువులు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులకు బస్టాండ్లలోనే వస్తువులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితిని కొందరు వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ముద్రిత ధర ఒకటి.. వసూలు చేస్తున్న ధర మరొకటి అన్నట్టుగా పరిస్థితి ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ముఖ్యంగా అత్యవసరంగా నీళ్లు, చిరుతిళ్లు కొనుగోలు చేసే సమయంలో ధరను ప్రశ్నిస్తే దుకాణదారుల నుంచి నిర్లక్ష్య సమాధానాలు ఎదురవుతున్నాయని కొందరు చెబుతున్నారు.

**ధరల పట్టికలు ఎక్కడ?**

బస్టాండ్లలోని దుకాణాల్లో వస్తువుల ధరలు స్పష్టంగా ప్రదర్శించడంతో పాటు, నిబంధనల ప్రకారం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశంపై అధికారులు పర్యవేక్షణ చేయాల్సి ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో తనిఖీలు నామమాత్రంగానే జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఫిర్యాదు చేసినా ఫలితం లేదా?**

ప్రయాణికుల ఫిర్యాదులను

(మిగతా 2వ పేజీలో..)

## కొండా సురేఖకు అధికారిక భద్రత ఉపసంహరించుకున్న రేవంత్ ప్రభుత్వం

- మంత్రివర్గం నుంచి కొండా సురేఖ తొలగింపు
- మంత్రి హోదాలో కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం వెనక్కి
- ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ గన్‌మెన్లను రీకాల్ చేసిన ప్రభుత్వం
- మంత్రి పదవి నుంచి తొలగించిన మరుసటిరోజే చర్యలు
- ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ

తెలంగాణ మాజీ మంత్రి కొండా సురేఖకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక భద్రతను పూర్తిగా ఉపసంహరించుకుంది.

(మిగతా 2వ పేజీలో..)



## కొండ సురేఖను తెలంగాణ భవన్ గేటు తాకనివ్వం: మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 04**



తెలంగాణ మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ అయిన కొండ సురేఖ అంశం ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది కొండ సురేఖ రాజకీ య భవిష్యత్తుపై ఇప్పటివరకు రకరకాలుగా ఊహా గానాలు వినవస్తున్న తరుణంలో బిఆర్ ఎస్ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. అయన మీడియాతో మాట్లాడుతూ..

(మిగతా 2వ పేజీలో..)

## పెట్టుబడుల వేట.. వ్యక్తిగత అంశాలు: విజయ్ తొలి విదేశీ పర్యటనపై తమిళనాట చర్చ

- సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి విదేశీ పర్యటన
- ఈ నెల 10 నుంచి 16 వరకు బ్రిటన్ లో పర్యటించనున్న విజయ్
- భార్య, కుమార్తెలను విజయ్ కలుస్తాడంటూ ప్రచారం

తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ తన తొలి అధికారిక విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రానికి భారీగా

(మిగతా 2వ పేజీలో..)



## సెంట్రల్‌లో వైరం..

- స్టేట్‌లో చెలిమి:
- హాట్ టాపిక్‌గా రేవంత్, అసద్ దోస్తాన్!
- అప్పుడు అలా.. ఇప్పుడు ఇలా..!
- కమలనాథులకు దొరికిన ఆయుధం..?

**మన దునియా,హైదరాబాద్: సెప్టెంబర్ 04**

జాతీయ స్థాయిలో ఉప్పు, నిప్పులా ఉండే రెండు శక్తులు.. రాష్ట్రంలో రాజకీయ అవసరాల కోసం భిన్న వ్యూహాలతో ముందకు వెళ్తున్నాయి. ఢిల్లీ పీఠం కోసం పోరాడుతున్న కాంగ్రెస్, దేశవ్యాప్తంగా ఎంఐఎం మధ్య ఎప్పుడూ ఏదో వివాదం నడుస్తూనే ఉంటుంది.కానీ, గులాబీ బాస్‌ను గద్దె దించి పగ్గాలు చేపట్టిన రేవంత్ రెడ్డి , అసదుద్దీన్ ఒవైసీల మధ్య ఇప్పుడు నడుస్తున్న 'రాజీ'కీయం' స్టేట్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**అప్పుడు అలా.. ఇప్పుడు ఇలా..!**

ఒకప్పుడు రేవంత్ రెడ్డి, అసదుద్దీన్ ఒవైసీ ల మధ్య పేలిన మాటల తూటాలు పత్రికల్లో ప్రతాక శీర్షితతో

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# సెంట్రల్‌లో వైరం..

(మొదటి పేజీ తరువాయి)

వచ్చేవి. రేవంత్‌ను 'ఆర్ఎస్ఎస్–అన్నా' అని ఒవైసీ ఎద్దేవా చేస్తే, ఒవైసీని 'బీజేపీ బీ–టీమ్' అంటూ రేవంత్ తీవ్రంగా మండిపడ్డారు. కానీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీన్ పూర్తిగా మారిపోయింది. తాజాగా సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి రివర్స్ గేర్ వేసి.. 'దేశభక్తిలో ఒవైసీ ప్రధాని మోదీ, అమిత్ షాలతో సమానం' అని పొడగటం వెనపుక పెద్ద వ్యూహమే ఉందని పొలిటికల్ అనలిస్టులు చర్చించుకుంటున్నారు.

పక్కా వ్యూహంతో రేవంత్ ముందుకు..

రాజధాని హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నిలదొక్కుకోవాలన్న, ముస్లిం ఓటు బ్యాంకును పదిలపరుచుకోవాలన్నా ఒవైసీ బ్రదర్స్‌తో సఖ్యతగా ఉండటం అనివార్యమని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. 2028 ఎన్నికలే టార్గెట్‌గా మరోసారి తన ముఖ్యమంత్రి కుర్చీని పక్కా చేసుకోవడానికి మైనారిటీ వర్గానికి నాయకత్వం వహిస్తున్న ఆ ఇద్దరు ముఖ్య నేతలను ఇప్పటి నుంచే తనవైపు తిప్పుకునేందుకు రేవంత్ రెడ్డి పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తున్నట్లుగా టాక్ వినిపిస్తోంది. మరోవైపు ఒవైసీ బ్రదర్స్ కూడా అధికార పార్టీతో సన్నిహితంగా మెలుగుతూనే ఓల్డ్ సిటీ డెవలప్‌మెంట్, అన్ని శాఖల అడ్మినిస్ట్రేషన్‌లో పట్టు, తమ నెట్‌వర్క్‌కు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని చూస్తున్నారు.

కమలనాథులకు దొరికిన ఆయుధం..?

ఇక రాష్ట్రంలో సుమారు 15 శాతానికి పైగా ఉన్న ముస్లిం ఓటర్లు దాదాపు 40 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను నిర్ణయించే స్థితిలో ఉన్నారు. ఆ ఓటు బ్యాంకు చెక్కుచెదరకుండా చూసుకోవడం ఇద్దరు నేతలకూ కీలకమే. అయితే, వారి మధ్య కుదిరిన దోస్తీని విపక్ష బీజేపీ తన పొలిటికల్ అస్త్రంగా మలుచుకోవడానికి ఇప్పటికే పావులు కదుపుతోంది. ప్రజలను మభ్యపెట్టేలా కాంగ్రెస్, ఎంఐఎంలు లోపాయికారి ఒప్పందంతో ముందుకు నడుస్తున్నాయని ప్రచారం చేసేందుకు కమలనాథులు సిద్ధమవుతున్నారు. ఏది ఏమైనా.. రాబోయే రోజుల్లో తెలంగాణ పాలిటిక్స్‌లో ఎలాంటి సంచలనాలకు తెరలేపుతుందో వేచి చూడాల్సిందే మరి.

## కొండ సురేఖను తెలంగాణ భవన్ గేటు తాకనివ్వం: మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కొండ సురేఖను బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించే ప్రసక్తే లేదన్నారు. ఇతర పార్టీల నాయకుల చేరికలపై మాట్లాడిన జగదీష్ రెడ్డి, కొండా సురేఖను బీఆర్ఎస్ పార్టీలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ రానివ్వబోమని, తెలంగాణ భవన్ గేటు కూడా తాకని వ్వమని స్పష్టం చేశారు. అలాగే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నా పార్టీలోకి తీసుకోమ ని, ఆయనకు మంత్రి పదవి ఇస్తే డబ్బుల కు అమ్ముడుపోయి నట్టేనని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన పది మంది ఎమ్మెల్యే లలో క్యారెక్టర్ ఆధా రంగా ఒకరిద్దరిని తప్ప మిగిలిన వారిని తిరిగి చేర్చుకోమని తేల్చిచెప్పారు. ప్రస్తుతం పార్టీ మారి న ఇద్దరు ఎమ్మెల్యేలు తిరిగి బీఆర్ఎస్‌లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సంద ర్భంగా సంచలన విషయం వెల్లడించారు.

## తెలంగాణ బస్టాండ్లలో ప్రయాణికుల నిలువుదోపిడీ!

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించేందుకు వ్యవస్థ ఉన్నప్పటికీ, ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తేలితే సంబంధిత దుకాణాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**అధికారులు స్పందించాలి**

ప్రయాణికులపై అదనపు ఆర్థిక భారం పడకుండా బస్టాండ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఎంఆర్పీ ఉల్లంఘనలకు అడ్డుకట్ట వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్లలో ప్రయాణికులే టార్గెట్‌గా సాగుతున్న ఈ అధిక ధరల వ్యవహారంపై సంబంధిత అధికారులు ఎప్పుడు దృష్టి సారిస్తారు? నిబంధనలు ఉల్లంఘిస్తున్న షాపులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు? అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.




# పెట్టుబడుల వేట.. వ్యక్తిగత అంశాలు: విజయ్ తొలి విదేశీ పర్యటనపై తమిళనాట చర్చ

(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన ఈ నెల 10 నుంచి 16 వరకు బ్రిటన్ లో పర్యటించనున్నారు. లండన్‌లో జరిగే పలు కీలక పారిశ్రామికవేత్తల సమావేశాల్లో పాల్గొని ఉన్నత స్థాయి చర్చలు జరపనున్నారు. అయితే, ఈ పర్యటన కేవలం అధికారిక కార్యకలాపాలకే కాకుండా ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధించింది అంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల విజయ్ భార్య సంగీత విడాకుల పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో వారిద్దరి మధ్య మనస్పర్థలు తొలగిపోయాయనే వార్తలు జోరుగా వినిపిస్తున్న నేపథ్యంలో, లండన్‌లో నివసిస్తున్న భార్య సంగీత, కుమార్తె దివ్యలను ఆయన ఈ పర్యటనలో కలుసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు, ఇదే సమయంలో నటి త్రిష కూడా ఓ షూటింగ్ నిమిత్తం యూరప్‌లోనే ఉండటంతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి, రాష్ట్రంలో పెట్టుబడులు సాధించే ముఖ్యమైన లక్ష్యంతో పాటు వ్యక్తిగత జీవితపు ప్రాధాన్యతల నడుమ సీఎం విజయ్ తొలి విదేశీ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

# కొండా సురేఖకు అధికారిక భద్రత ఉపసంహరించుకున్న రేవంత్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రివర్గం నుంచి ఆమెను తొలగించిన మరుసటి రోజే ఈ చర్యలు తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మంత్రి హోదాలో ఆమెకు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ పరిధిలోని ప్రత్యేక గన్‌మన్లను ప్రభుత్వం తక్షణమే వెనక్కి పిలిపించింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వెలువడిన కొన్ని గంటల్లోనే ఆమె భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను రద్దు చేస్తూ అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో ఆమె అధికారిక కాన్వాయ్, ఎస్కార్ట్ భద్రత పూర్తిగా నిలిచిపోయాయి. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఒక వ్యక్తి మంత్రి పదవిలో లేనప్పుడు, వారికి కేటాయించిన ప్రత్యేక భద్రతను ఉపసంహరించడం సాధారణ ప్రక్రియ అని అధికారులు పేర్కొంటున్నారు. అయితే, మంత్రి పదవి నుంచి తొలగించిన వెంటనే ఇంత వేగంగా భద్రతను వెనక్కి తీసుకోవడంపై రాజకీయ విశ్లేషకులు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది కొండా కుటుంబానికి ప్రభుత్వం పంపిన ఒక బలమైన సంకేతంగా కొందరు భావిస్తున్నారు. ఈ వరుస పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖ తన భవిష్యత్ రాజకీయ ప్రస్థానాన్ని ఎలా మలచుకుంటారనే అంశం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆమె తదుపరి అడుగులపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# కొడంగల్ నియోజకవర్గంలో డిగ్రీ, గురుకుల భవన నిర్మాణాలను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి

### మద్దూరు మున్సిపల్ కేంద్రంలో రేవంత్ పర్యటన

### వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు అందుబాటులోకి రావాలని ఆదేశం

### భూములిచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్న సీఎం



తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ పరిధిలోని మద్దూరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో విచ్చేసిన ఆయన, మద్దూరులో రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గురుకుల భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాల భవనాన్ని మార్చి నెలలోగా వేగవంతంగా పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు తరగతులు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాల పురోగతిని పరిశీలించిన రేవంత్ రెడ్డి... కళాశాల ప్రాంగణాన్ని మరింత విశాలంగా తీర్చిదిద్దేందుకు పక్కనే ఉన్న స్థలాన్ని వెంటనే సర్వే చేసి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకను ఆదేశించారు. ఇదే సమయంలో గురుకుల భవన నిర్మాణానికి తమ అమూల్యమైన సొంత భూములను ఉచితంగా అందించిన దాతల ఉదారతను అభినందిస్తూ, వారికి వెంటనే 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.

# కొండా సురేఖను తొలగించారు.. పొంగులేటి సంగతి ఏమిటి?: హరీశ్ రావు

తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్ నియోజకవర్గంలోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బందీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితాలోని పేదల భూములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమస్యలపై ప్రశ్నిస్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవమానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
సెప్టెంబర్ । శనివారం । 5 । 2026



# హామీల అమలేది.. బాకీ కార్డులెందుకు?








**కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన**

**జన్నారంలో భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; సెప్టెంబర్04:**

జన్నారం: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జన్నారం మండల కేంద్రంలోని ధర్మారం చౌరస్తా నుంచి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ 'బాకీ కార్డులు' ప్రదర్శించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడుస్తున్నా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. హామీల అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు.మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద తులం బంగారం, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000, నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, పంటలకు బోనస్, రైతు కూలీలు, ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని కోరారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేసేందుకే 'బాకీ కార్డుల' కార్యక్రమాన్ని చేపట్టామని జాన్సన్ నాయక్ తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచిందని, ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులోనూ నిరంతరం పోరాటం కొనసాగిస్తామని భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు.

# షాద్‌నగర్ బీజేపీలో రాజుకున్న తగవు

- **పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిపై రాష్ట్ర అధ్యక్షుడికి అందే బాబయ్య ఫిర్యాదు**
- **బిజెపిలో రచ్చకెక్కిన అంతర్గత విభేదాలు**
- **పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిపై పార్టీ క్రమశిక్షణా ఉల్లంఘనల ఆరోపణలు**
- **బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు లేఖ ద్వారా ఫిర్యాదు**

**మన దునియారంగారెడ్డి జిల్లా షాద్‌నగర్:సెప్టెంబర్ 04**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అంతర్గత విభేదాలు రచ్చకెక్కాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో షాద్‌నగర్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన అందే బాబయ్య, స్థానిక నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిపై పార్టీ క్రమశిక్షణా ఉల్లంఘనలు, సమాంతర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారంటూ ఆగస్టు 26, 2026న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. ?ఈ వినతిపత్రంలో అందే బాబయ్య ప్రధానంగా పేర్కొన్న అంశాలలో..

**2023 ఎన్నికల నాటి వైఖరి**

2023 శాసనసభ ఎన్నికల్లో బీజేపీ టికెట్ రాకపోవడంతో విష్ణువర్ధన్ రెడ్డి పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటం ఉన్న ఫ్లెక్సీలను తన్ని, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఆ తర్వాత ఆయన ఫోర్వర్డ్ బ్లాక్ పార్టీ 'సింహం' గుర్తుపై పోటీ చేశారని తెలిపారు.సమాంతర కార్యకలాపాలు: లోక్‌సభ ఎన్నికల సమయంలో తిరిగి బీజేపీలోకి వచ్చినప్పటికీ, అధికారిక పార్టీ యంత్రాంగంతో కలవకుండా నియోజకవర్గంలో స్వతంత్రంగా, సమాంతరంగా రాజకీయ కార్యకలాపాలు నడుపుతూ కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తున్నారని పేర్కొన్నారు. అధికారిక సమావేశాలకు గైర్హాజరు రంగా రెడ్డి జిల్లా పార్టీ నిర్వహించే ముఖ్యమైన సమావేశాలు, కార్యక్రమాలకు హాజరుకాకుండా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు.? వందేమాతరం గేయానికి అవమానం చేశారని పార్టీ అధికారిక సమావేశంలో వందేమా తరం గీతం ఆలపిస్తున్న సమయంలో విష్ణువర్ధన్ రెడ్డి మద్దతుదారులు ఆయన పేరు ప్రస్తావించలేదనే నెపంతో అడ్డంకులు సృష్టించారని, ఇది జాతీయ గీతానికి, పార్టీకి జరిగిన అవమానమని తెలిపారు.



**ఏఐఎస్ఎఫ్ నిరసనలో భాగస్వామ్యం**

జిల్లా లేదా రాష్ట్ర బీజేపీ నాయకత్వానికి సమాచారం ఇవ్వకుండా, అనుమతి లేకుండా ఇటీవల షాద్ నగర్ లో పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో పాల్గొనడం వల్ల పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొం దని లేఖలో ప్రస్తావించారు.

**అనధికార హోదాలతో ప్రచారం**

2023 ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేయకపోయినా, తనను తాను "బిజెపి కంటెస్టింగ్ ఎమ్మెల్యే" మరియు "బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్" అని పేర్కొంటూ పోస్టర్లు, ప్రచార సామగ్రి ద్వారా ప్రజలను, కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తున్నారని అందే బాబయ్య ఆరోపించారు. దీనిపై పరిశోధన జరిపి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రారావు మరోసారి ఇచ్చినట్లు బాబయ్య మీడియాకు తెలిపారు..

# కేబినెట్ లోకి రాములమ్మ!

**కొండా సురేఖ స్థానంలో మంత్రిగా మహిళకే అవకాశం ఇవ్వాలి అని హైకమాండ్ నిర్దేశించినట్లు తెలుస్తుంది.**

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 04**

సురేఖ పై వేటుతో అధికార కాంగ్రెస్ లో రాజకీయం మారుతోంది. కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూనే హైకమాండ్ కొన్ని సూచనలు చేసినట్లు సమాచారం.ఢిల్లీలో సుదీర్ఘ కసరత్తు తరువాత సురేఖ పైన వేటు వేస్తూనే.. ఒకే సారి ముగ్గురు మహిళలకు పదవులు కట్టబెట్టారు.కాగా, ఇక.. తెలంగాణ మంత్రివర్గంలో మార్పులు జరగనున్నాయి. త్వరలోనే మంత్రివర్గం ప్రక్షాళన ఉండటం ఖాయంగా కనిపిస్తోంది.ఎమ్మెల్సీ విజయ శాంతికి మంత్రి పదవి ఇచ్చి కాంగ్రెస్ బలోపేతానికి వాడుకోవాలని రాష్ట్ర నాయకత్వాని కి సూచిస్తున్నట్లుగా చెబుతున్నారు.ఎందుకంటే కొండా సురేఖ పార్టీని వీడి రేపటి రోజున కాంగ్రెస్ మీద నిప్పులు చెరగడం ఖాయమని.. ఆమెను ఢీ కొట్టేందుకు విజయశాంతికి అవకాశం ఇవ్వాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.



## ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహానికి స్థలం కేటాయించండి

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి ప్రజా సంఘాల వినతి**

**మన దునియా,హన్మకొండ జిల్లా:సెప్టెంబర్ 04**



హన్మకొండ జిల్లా కేంద్రంలో ప్రజాయుద్ధ నౌఖ గద్దరన్న విగ్రహం ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని కోరుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. హనుమకొండ జిల్లా కలెక్టర్ కు ప్రజా సంఘాల నాయకులు ఇచ్చిన వినతిపత్రాన్ని వెంటనే ఎమ్మెల్యే ఫార్వర్డ్ చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఏర్పాటులో గద్దరన్న పాత్ర కీలకమైందని అలాంటి గద్దరన్న ఆశయ సాధనలో భాగంగా ఆయన విగ్రహాలను రాష్ట్రమంతా ఏర్పాటు చేసుకొని పీడిత ప్రజల విముక్తిలో భాగస్వాములు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గద్దర్ విగ్రహ స్థాపన కమిటి చైర్మన్ కోంద్ర నర్సింగరావు, బిసి జాక్ నాయకులు డాక్టర్ తిరునహరి శేషు, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, డి బి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు రాజేందర్, గజాల గోవర్ధన్, గద్దర్ సాంబయ్య, పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ-తెలంగాణ విభజన సరిగ్గా జరగలేదు : పొంగులేటి

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 04**



ఏపీ-తెలంగాణ విభజన సరిగ్గా జరగలేదని అన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ముంపు గ్రామాలను పట్టించుకోలేదని విమర్శించారు. కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలోని కొన్ని మండలాలను ఏపీలో కలిపారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుతో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గోదావరికి భారీ వరదలు వస్తే ముంపు గ్రామాలకు మరింత ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.

## వెయ్యి రోజుల పాలనపై గులాబీ గర్జన

**మల్లంపల్లిలో వంటావార్పు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన**

**ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు**

**హామీలు అమలు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్**




**మన దునియా,మల్లంపల్లి:సెప్టెంబర్ 04**

మల్లంపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ మల్లంపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు వంటావార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపిస్తూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీలను అమలు చేయడంతో పాటు ప్రజా సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.వంటావార్పు కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ముద్దనూరు--పులివెందుల--ముదిగుబ్బ రైల్వే లైన్‌కు గ్రీన్ సిగ్నల్

మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 04




ముద్దనూరు: ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్త రైల్వే లైన్‌కు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఎట్టకేలకు కడప జిల్లా పులివెందులకు రైల్వే ప్రాజెక్టు రానుంది. కడవ--బెంగళూరు రైల్వే మార్గాన్ని పులివెందుల మీదుగా ఏర్పాటు చేయడానికి సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ముద్దనూరు--పులివెందుల--ముదిగుబ్బ--శ్రీసత్యసాయి ప్రాంతాల మీదుగా సుమారు 110 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి రైల్వే బోర్డు ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.2,505.89 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ప్రతిపాదిత మార్గంలో ముద్దనూరు, చిన్నదుద్యాల, మల్లెల, మాదూరు, పులివెందుల తదితర ప్రాంతాల్లో రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. ముదిగుబ్బ వైపు కూడా రెండు స్టేషన్లను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ రైల్వే లైన్ పూర్తయితే కడప జిల్లా పశ్చిమ ప్రాంతంతో పాటు పులివెందుల, ముద్దనూరు పరిసర ప్రాంతాల ప్రజలకు రైలు రవాణా సౌకర్యం మెరుగుపడి, ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. ఇదిలా ఉండగా ఓబులవారిపల్లె--గుంతకల్లు మధ్య మరో రెండు లైన్ల నిర్మాణానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఓబులవారిపల్లె--రేణిగుంట మధ్య రెండు రైల్వే లైన్లు ఉండగా, మూడో లైన్ నిర్మాణానికి కూడా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టులకు సంబంధించి తదుపరి కార్యాచరణపై ఉన్నతాధికారుల నుంచి త్వరలో కీలక ఆదేశాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

మన దునియా, సెప్టెంబర్ 04,మంచిర్యాల జిల్లా



మందమర్రి పాత బస్టాండ్ లోని కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం వైభవంగా, ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను కరెస్పాండంట్ రాం వేణు ప్రిన్సిపాల్ ఏ గుణవతి ఘనంగా నిర్వహించారు, ఉదయమే విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల్ని చక్కగా కృషుడి వేషాదారణలోనూ, గోపిక వేషాదారణలోనూ ముస్తాబు చేసి పాఠశాలకు తీసుకువచ్చారు, జంటలు జంటలుగా చక్కటి ప్రదర్శనను ఇచ్చారు కృష్ణుడు గోపికలు నృత్యాలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు, తర్వాత ఉట్టి కొట్టె కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థిని విద్యార్థులు కేరింతలు కొడుతూ ఎగిరెగిరి ఉట్టిని కొట్టె ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన కృష్ణవేణి పాఠశాలలో ఏ పండగ వచ్చినా కూడా మన సాంప్రదాయాలు తెలియచేసే విదంగా విద్యార్థులకి చక్కటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని అందుకు సహకరిస్తున్న పాఠశాల యాజమాన్యం కి మరియు తల్లిదండ్రులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎల్లపుడు మీ సహకారం ఇలాగే వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ.గుణవతి, రాం తిరుమల, శ్రీజ, షరీనా, స్పందన, శివాని, కృష్ణ మోహన్, శ్రీనివాస్, వెంకటస్వామి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

మన దునియా, సెప్టెంబర్ 04,మంచిర్యాల జిల్లా

కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలనలో మహిళలకు స్కూటీలు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు అందించకుండా మోసం చేస్తోందని ఆరోపిస్తూ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్ కే సి వో ఏ క్లబ్ లో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు, చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అధ్యక్షతన, ముఖ్య అతిథిగా తుల ఉమా హాజరుకానున్న నేపథ్యంలో క్యాతన్‌పల్లి లోని ఆర్ కే సి వో ఏ క్లబ్‌లో జరిగే, నిరసన కార్యక్రమానికి మందమర్రి పట్టణంలోని నుంచి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మహిళా నాయకురాళు ్లు, వృద్ధులు, వికలాంగులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టి బి జి కే ఎస్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, వికలాంగుల సమస్యలను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకే ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.





# కష్టకాలంలో కుటుంబ సభ్యుడిలా.. జాన్సన్ నాయక్ పరామర్శ





ఖానాపూర్ ఆర్సి మన దునియా; సెప్టెంబర్ 04:

జన్నారం: ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడం నాయకత్వ లక్షణమని మరోసారి చాటుతూ, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అనారోగ్యంతో బాధపడుతున్న వారిని వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు.జన్నారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగన్న అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న జాన్సన్ నాయక్, వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.అలాగే జన్నారం మండలం తపాలాపూర్ గ్రామానికి చెందిన మామిడి శ్రీనివాస్ అనారోగ్యంతో ఇంటి వద్ద చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని, ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని భరోసా ఇచ్చారు.ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని జాన్సన్ నాయక్ సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాలు స్వాధీనం





మన దునియా, సెప్టెంబర్ 04,మంచిర్యాల జిల్లా

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు నేతృత్వంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ నార్కోటిక్ టీమ్ సిబ్బంది అక్రమంగా పశువుల తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు.మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో కౌటాల నుంచి జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్‌కు పశువులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో, మందమర్రి టోల్‌ప్లాజా వద్ద టాస్క్‌ఫోర్స్ నార్కోటిక్ టీమ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పశువులతో వెళ్తున్న 3 మహీంద్రా క్యాంపర్ వాహనాలను అడ్డుకుని తనిఖీ చేయగా,వాటిలో 13 ఆవులు,17 దూడలు కలిపి మొత్తం 30 పశువులు ఉన్నట్లు గుర్తించారు.ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు డ్రైవర్లు,నలుగురు సహాయకులు కలిపి మొత్తం 7 మందిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి 3 మహీంద్రా క్యాంపర్ వాహనాలు,4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

పట్టుబడిన వారి వివరాలు

డ్రైవర్లు -- ముగ్గురు

1.నక్క రాజ్‌కుమార్, తండ్రి రాజయ్య, వయస్సు 26 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా. 2.షేక్ అహ్మద్, తండ్రి రహీమతుల్లా, వయస్సు 36 సంవత్సరాలు, డ్రైవర్, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా.

3.సుంకె కుమార్, తండ్రి రాజమల్లు, వయస్సు 37 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా.

హెల్పర్స్ -- నలుగురు

4.షేక్ షఫీ, తండ్రి రతీక్, వయస్సు 28 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా.

5.షేక్ షాహీద్, తండ్రి ఇస్మాయిల్, వయస్సు 21 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా.6.ఒరగంటి రాజ్‌కుమార్, తండ్రి ఎల్లయ్య, వయస్సు 26 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా. 7.తాండ్ర శ్రీనివాస్, తండ్రి చిన్న రాజన్న, వయస్సు 39 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా.తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో అదేవిధంగా,బెజ్జూర్ గ్రామం నుంచి జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్‌కు పశువులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ బృందం తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లగురిజాల గ్రామంలో దాడి నిర్వహించి పశువులతో వెళ్తున్న 2 మహీంద్రా క్యాంపర్ వాహనాలను అడ్డుకుని తనిఖీ చేయగా,వాటిలో 20 ఆవులు,7 దూడలు కలిపి మొత్తం 27 పశువులు ఉన్నట్లు గుర్తించారు.ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు డ్రైవర్లు,నలుగురు సహాయకులు కలిపి మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి 2 మహీంద్రా క్యాంపర్ వాహనాలు,2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

పట్టుబడిన వారి వివరాలు

డ్రైవర్లు -- ఇద్దరు

1.ఎస్‌కే అయూబ్, తండ్రి అబ్బాస్, వయస్సు 30 సంవత్సరాలు, డ్రైవర్, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా.

2.ఎస్‌కే ఇర్ఫాన్, తండ్రి గౌస్, వయస్సు 30 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా.

హెల్పర్స్ -- ఇద్దరు

3.సయ్యద్ ఇర్ఫాన్, తండ్రి అబు, వయస్సు 35 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా. 4.సయ్యద్ ఫర్హాన్, తండ్రి గౌస్, వయస్సు 30 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా.రెండు వేర్వేరు ఘటనల్లో కలిపి 57 పశువులు,5 మహీంద్రా క్యాంపర్ వాహనాలు,6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మొత్తం 11 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితులపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నిందితులు, స్వాధీనం చేసుకున్న వాహనాలు,మొబైల్ ఫోన్లు, పశువులను సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలకు అప్పగించారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
సెప్టెంబర్ । శనివారం । 5 । 2026



# కాసీపేట--1 ఇంక్లైన్ వద్ద టిబిజికేఎస్ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ





**మన దునియా, సెప్టెంబర్ 04,మంచిర్యాల జిల్లా**

కాసీపేట--1 గని ఇంక్లైన్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సెకండ్ షిఫ్ట్ కార్మికులకు కరపత్రాలు శుక్రవారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ యూనియన్లు గని కార్మికులకు చేసిన మోసాలు, అన్యాయాలను వివరిస్తూ కార్మికులను చైతన్యపరిచారు.కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం, ఆత్మగౌరవం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు. బాణం గుర్తును ఆదరించి, గులాబీ జెండా స్ఫూర్తితో కార్మికులంతా ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు.గని కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నిలబడి పోరాడాలని, కార్మిక ఐక్యతను మరింత బలోపేతం చేయాలని నాయకులు అన్నారు. ఈ సందర్భంగా "కార్మిక ఐక్యత వర్ధిల్లాలి.టీబిజికేఎస్ జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో టి బి జి కే ఎస్ యూనియన్ సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ బెల్లం అశోక్, గని ఫిట్ కార్యదర్శి బైరీ శంకర్, సీనియర్ నాయకులు అఫ్జల్ ఉద్దీన్, మున్ని శ్రీనివాస్, సంగీ రవి, చిరంజీవి, వెంకట్ సాయి, శివ, సతీష్ యాదవ్, మల్లేష్, తిరుపతి, మధు తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ హైవేపై ఆర్టిసి బస్సు బోల్తా: డ్రైవర్ మృతి

**మన దునియా,కామారెడ్డి జిల్లా:సెప్టెంబర్ 04**



కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం పరిధిలోని జాతీయ రహదారి 161పై బస్సు అదుపుతప్పి బోల్తా పడిన ఘటన జుక్కల్ చౌరస్తా సమీ పంలో శు క్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో హైదరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఆంజనేయులు (50) అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా, బస్సులో ప్రయాణి స్తున్న 15 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాల య్యాయి. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి బిచ్కుందకు ప్రయాణికులతో వెళ్తున్న ఎక్స్ ప్రెస్ బస్ జుక్కల్ చౌరస్తా సమీపంలోని జాతీయ రహదారి 161పైకి చేరుకోగానే అదుపుతప్పి రహ దారిపై ఉన్న కల్వర్టు గోడను ఢీ కొట్టి బోల్తా పడింది.ఈ ప్రమాద తీవ్రతతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులో ఉన్న 15 మంది ప్రయాణికు లకు స్వల్ప గాయాల య్యాయి. దీంతో స్థానికులు వెంటనే వారిని బయటకు తీసి పోలీసులకు సమా చారమందించారు. సమాచారం అందుకున్న డీఎస్పీ విట్టల్ రెడ్డి, సీఐ రవికుమార్, ఎస్సై మురళి సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని పరిశీలిం చారు. డ్రైవర్ మృతదేహాన్ని బాన్సువాడ ఆసు పత్రికి తరలించారు. గాయపడిన 15 మంది ప్రయాణికు లను చికిత్స నిమిత్తం బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

# హామీల అమలులో రేవంత్ ప్రభుత్వం విఫలం : మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి





**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

ఆరు గ్యారంటీల పేరుతో అనేక వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చాక మహిళలు, వృద్ధులు, విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. మోర్తాడ్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మహిళా సదస్సు, వంటావార్పు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఎన్నికల వేళ కాంగ్రెస్? ఇచ్చిన హామీలను చూపిస్తూ..

ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీల వీడియో క్లిప్పింగులను ఎల్ఈడీ స్క్రీన్పై ప్రదర్శించి ఎండగట్టారు. అనంతరం మహిళలతో కలిసి వంటావార్పులో పాల్గొని, బతుకమ్మ ఆడారు. ?వేముల మాట్లాడుతూ.. ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పిన సర్కార్ ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వలేదని, గడిచిన సమయానికి లెక్కగడితే ఒక్కో మహిళకు రూ.82,500 బాకీ పడిందని తెలిపారు. పెన్షన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని చెప్పి ఎగ్గొట్టడం వల్ల ఒక్కో పింఛన్దారునికి రూ.66,000 బకాయి పడిందన్నారు.

రేవంత్ గవర్నమెంట్ ఫెయిల్యూర్ తులం బంగారం ఏమాయే..

కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని మాట తప్పారని, బాల్కొండ నియోజకవర్గంలోనే 5,000 మంది లబ్ధిదారులు దీనికోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని, 200 యూనిట్లు దాటితే విద్యుత్ బిల్లుల భారంతో పాటు నిరంతరం కోతలు విధిస్తున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో రాజకీయ పక్షపాతం వీడి, ప్రజల సమక్షంలో 'లక్కీ డ్రా' ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ బాకీ కార్డులతో నిలదీయాలని పిలుపునిచ్చారు.

సదస్సులో మహిళల ఏకగ్రీవ తీర్మానాలు

సభకు హాజరైన వేలాదిమంది మహిళల ఆమోదంతో పలు డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని ఆమోదించారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లను తక్షణమే పునరుద్ధరించాలని, మహాలక్ష్మి పథకం బకాయిలు రూ.82,500 వెంటనే ఖాతాల్లో జమ చేయాలని కోరారు. పెన్షన్ పెంపు బకాయిలు రూ.66,000 చెల్లించడంతో పాటు 57 ఏళ్లు నిండిన వారికి నూతన పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# నిరీక్షణ ముగిసింది నెక్స్ట్ ఏంటి?

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 04**



కొండా సురేఖ రాజకీయ భవిష్యత్ పై చర్చ జోరందుకుం ది. మంత్రి పదవి నుంచి కొండ సురేఖ బర్తరఫ్ అయ్యారు కొండ సురేఖ, గురించి చెప్పాలంటే ఆమె చుట్టూ ఎప్పుడూ వివాదాలే ఒక్కమాట లో చెప్పా లంటే వివాదాలు ఎప్పుడు ఆమె చుట్టూ వైఫ్ లా తిరు గుతూ ఉంటాయి, ఇటీవల ఆమె కూతురు చేసిన వ్యాఖ్యల వల్ల ఆమె మంత్రి పదవి పోవడానికి ప్రధాన కారణం అయ్యింది,

**కొండ సురేఖ భవిష్యత్తు లో నెక్స్ట్ ఏంటి?**

మంత్రివర్గం నుంచి ఆమెను తప్పించిన తర్వాత కొండా కుటుంబం తదుపరి అడుగు ఏంటన్నది ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా? లేక పార్టీ లోనే కొనసాగుతా రా? అనే దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు. అయితే, కొండా దంపతులకు బీఆర్ఎస్ నాయక త్వంతో సయోధ్య కుదిరే అవకాశం లేదని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 2018 ఎన్నికల సమయంలో కేసీఆర్, కేటీఆర్పై కొండా దంపతులు చేసిన తీవ్ర విమర్శలు కూడా ఈ చర్చకు కారణంగా మారాయి.మరోవైపు భారతీయ జనతా పార్టీ వైపు కొండా కుటుంబం అడుగు లు వేస్తుందనే ప్రచా రం ఉన్నప్పటికీ.. ఇప్పటివరకు ఆ పార్టీ నుంచి అధికారికంగా ఎలాంటి ఆహ్వానం అందలేదని సమాచారం. అంతేకాదు, కొండా దంపతులను పార్టీలో కి చేర్చుకునే విష యంలో బీజేపీలోనూ భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగు తోంది. ఈ నేపథ్యం లో కొండా సురేఖ, కొండా మురళి తమ అనుచరులతో వరు సగా సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇతర పార్టీల నుంచి వచ్చే ప్రతిపాదనలపై కూ డా ఆరా తీస్తున్నట్లు సమాచారం.మంత్రివర్గం నుంచి సురేఖను తప్పించిన తర్వాత ఆయన వ్యవహరించిన తీరు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే కాంగ్రెస్కు రాజీనామా చేసి ఎమ్మెల్యే పదవిని వదులుకుని ఉప ఎన్నికలకు వెళ్లడమే కొండా కుటుంబం 'ప్లాన్ బీ'నా? అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. దీనిపై కొండా కుటుంబం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# కొండ సురేఖ బర్తరఫ్ ను ఖండిస్తూ కళ్ళకు గంతలతో నిరసన

**మన దునియా, సెప్టెంబర్ 04,మంచిర్యాల జిల్లా**




మంచిర్యాల జిల్లా పట్టణంలోని ఐబీ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ని మంత్రి పదవి నుండి తొలగించడానికి ఖండిస్తూ కండ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేస్తూ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న జగ్గారెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక వర్గం రెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పదవులు అనుభవిస్తూ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు చేసినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకొని కాంగ్రెస్ అధిష్టానం ఈరోజు బీసీ బిడ్డ కొండ సురేఖ పై తనకు సంబంధం లేని తన బిడ్డ వాక్యాల పట్ల తనపై చర్యలు తీసుకోవడం అమానుషం రాష్ట్ర జనాభాలో 56% ఉన్న బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నాం సామాజిక న్యాయం మాతోటే సాధ్యం అయితది అని చెప్పి బీసీలకు కాంగ్రెస్ లోనే అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్న పార్టీ మరి ఈరోజు బీసీ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికైనా కొండా సురేఖ పై తీసుకున్న బర్తరఫ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో కొండ సురేఖకు బాసటగా నిలుస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించడానికి బీసీలుగా బీసీ సంఘాలుగా సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నాం ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, కర్రే లచ్చన్న న్యాయవాది, రాష్ట్ర బీసీ సంఘాల , పద్మశాలి సంఘం నాయకులు గజెల్లి వెంకటయ్య, తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాచర్ల సదానందం, నాయకులు శాఖ పురి భీమ్సేన్, వేముల అశోక్, వేముల కిరణ్, చంద్రగిరి చంద్రమౌళి, ఎండి లతీఫ్, సురేంద్ర చారి, చెలిమెల అంజయ్య, గగ్గూరి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ నగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం

**విమానాశ్రయంలోకి చేరిన వర్షపు నీరు**

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 05**



దేశ రాజధాని ఢిల్లీ ఎన్.సి.ఆర్, పరిధిలో కురిసిన భారీ వర్షం ఢిల్లీని అతలాకుత లం చేసింది, శుక్ర వారం మధ్యాహ్నం వేళ దట్టమైన నల్లని మేఘాలు అలుముకో వడంతో రాజధాని నగరం ఒక్కసారిగా పట్టపగలే చిమ్మ చీక ట్లు కమ్ముకున్నాయి, అనంతరం ఉరు ములు మెరుపులతో కూడిన కుండపోత వర్షం నగరాన్ని ముంచెత్తింది, ఆకస్మిక వర్షం కారణంగా ప్రధాన రహదారులు చెరు వులు చెరువులను తలపించేలా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి, వాహనదారులు మధ్యాహ్న సమయాల్లోనే హెడ్ లైట్లు వేసుకొని ప్రయాణించవలసి వచ్చింది, కురిసిన వర్షాల వల్ల దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా వర్షం నీరు చేరింది, దీంతో ఎయిర్ పోర్ట్ సిబ్బంది వరద నీరు కట్టడికి ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. అదే విధంగా సాయంత్రం రావలసిన పలు విమానాలను అధికారులు దారి మళ్లించారు.

మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

# రాత్రి పూట ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**షాద్‌నగర్‌లో చోరీ కేసును ఛేదించిన పోలీసులు..**

**ఐఫోన్, ఆపిల్ వాచ్ స్వాధీనం**







**మన దునియా,షాద్‌నగర్:సెప్టెంబర్ 04**

షాద్‌నగర్‌లో రాత్రి పూట ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని షాద్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును పోలీసులు ఛేదించారు. పట్టణ సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. కేశంపేట మండలానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లాడు. ఆ సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లోని వస్తువులతో పాటు ఒక ఐఫోన్, ఒక ఆపిల్ వాచ్, రూ.20 వేల నగదును అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. టెక్నికల్ ఆధారాలతో దర్యాప్తు చేసిన పోలీసులు రోహిత్ కుమార్ (23)ను నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి ఒక ఐఫోన్, ఒక ఆపిల్ వాచ్, రూ.20 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు బిహార్ రాష్ట్రానికి చెందినవాడిగా, ప్రస్తుతం కొత్తూరు ప్రాంతంలో నివసిస్తూ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో షాద్‌నగర్ డీసీపీ సీ. సిరీష, ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పోలీసు అధికారులు, క్రైమ్ టీమ్, సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలను ఉపయోగించినట్లు వెల్లడించారు..

# సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి చొరవతో గుత్పా, అలీసాగర్ ఆయకట్టుకు సాగునీటి విడుదలకు అనుమతి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్ లో సంభాషించిన ఎమ్మెల్యే లు**

**నీటి విడుదలకు అనుమతి..అధికారులకు ఆదేశం**

**హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా రైతులు**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లాలోని గుత్పా, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల కింద ఉన్న ఆయకట్టు రైతులకు ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు అందించేందుకు నీటి పారుదల శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి చొరవతో నిజాంసాగర్ నుంచి గుత్పా, అలీసాగర్ లిఫ్ట్‌లకు నీటిని విడుదల చేసేందుకు శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో ప్రధానంగా వరి పంట సాగవుతుండగా, పంటలు కీలకమైన పొట్టదశలో ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. గుత్పా, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల పరిధిలోని ఆయకట్టుకు నిజాంసాగర్ నుంచే నీటిని విడుదల చేసి, రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని మంత్రిని కోరారు.అలీసాగర్, గుత్పా లిఫ్ట్‌లకు ప్రతి 10 రోజులకు ఒకసారి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం పంటలకు అత్యంత కీలకమైన దశ కావడంతో తక్షణమే నీటి విడుదల చేపట్టాలని వారు మంత్రిని కోరారు.వారి విజ్ఞప్తిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. ఈ మేరకు అలీసాగర్ ఆయకట్టు పరిధిలోని సుమారు 48 వేల ఎకరాలకు, గుత్పా ఆయకట్టు పరిధిలోని సుమారు 35 వేల ఎకరాలకు కలిపి 83 వేల పైచిలుకు ఎకరాలకు ప్రయోజనం చేకూరేలా నీటిని విడుదల చేయనున్నారు.రోజుకు 1,500 క్యూసెక్కుల చొప్పున 10 రోజుల పాటు నీటిని విడుదల చేసేందుకు నీటిపారుదల శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో ఖరీఫ్‌లో సాగు చేస్తున్న వరి పంటకు అవసరమైన సమయంలో నీరు అందడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, సాగునీటి విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని భూపతి రెడ్డి తెలిపారు. గుత్పా, అలీసాగర్ ఆయకట్టు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్పందించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డికి జిల్లా రైతులు కృతజ్ఞతలు తెలిపారు. సాగునీటి విడుదలకు అనుమతి లభించడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.




# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ భగ్గుమ్..!





**1000 రోజుల హామీల పాలన.. అమలు మాత్రం శూన్యం అంటూ నిరసన**

**పరకాల అంబేద్కర్ సెంటర్‌లో వంటావార్పు..**

**రోడ్డుపైనే మహిళలతో కలిసి భోజనం చేసిన చల్లా**

**మహిళలు,వృద్ధులు,విద్యార్థులకు తీరని అన్యాయం..**

**హామీలను వెంటనే అమలు చేయాలి**

**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**మన దునియా,పరకాల,సెప్టెంబర్ 04**

ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా విస్మరిస్తూ ప్రజలను మోసం చేస్తోందని పరకాల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు చల్లా ధర్మారెడ్డి తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పరకాల అంబేద్కర్ సెంటర్‌లో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. మహిళలు,వృద్ధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.రోడ్డుపైనే పొయ్యిలు వెలిగించి వంటలు చేసిన అనంతరం మహిళలతో కలిసి చల్లా ధర్మారెడ్డి భోజనం చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**'తులం బంగారం' ఏమైంది..?**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..ఆ హామీ ఏమైందని చల్లా ధర్మారెడ్డి ప్రశ్నించారు.పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచిన పథకాలను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు.

**ఉచిత ప్రయాణం పేరుతో.. కుటుంబాల్లో చిచ్చా...?**

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని, మరోవైపు పురుషులపై చార్జీల భారాన్ని పెంచడం ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతోందని చల్లా ధర్మారెడ్డి విమర్శించారు.మహిళల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పిన ప్రభుత్వం ఆ హామీని కూడా విస్మరించిందని ఆరోపించారు. మహిళా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.

**కేసీఆర్ కిట్ ఎక్కడ..? స్కూటీలు ఏమయ్యాయి..?**

గర్భిణీలు, బాలింతలకు అండగా నిలిచిన కేసీఆర్ కిట్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. మహిళలకు రూ.2,500 సాయం,విద్యార్థినులకు ఇస్తామన్న స్కూటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వృద్ధులకు కేసీఆర్ ప్రభుత్వం అందించిన పెన్షన్లే తప్ప.. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేముందని ఆయన నిలదీశారు. మహిళలు, వృద్ధులు,విద్యార్థులు,పేదల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తోందని మండిపడ్డారు. మహిళా కమిషన్‌ను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మహిళల సమస్యల పరిష్కారంపై తగిన దృష్టి పెట్టడం లేదని చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. మహిళా కమిషన్ బలోపేతం ఎక్కడ..? మహిళా సంఘాల భవనాల విషయంలోనూ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**హామీలన్నీ అమలు చేయాల్సిందే!**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను విస్మరిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వానికి నిరంతరం గుర్తుచేస్తూ బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళలు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుందలో విషాదం.. బస్సు బోల్తాపడి డ్రైవర్? మృతి









**ఆర్టీసీ బస్సు బోల్తా పడి డ్రైవర్? మృతి చెందాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా బిచ్కుందలో చోటు చేసుకుంది.**

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: మన దునియా:**

బిచ్కుందలో విషాదం.. బస్సు బోల్తాపడి డ్రైవర్? మృతి ఆర్టీసీ బస్సు బోల్తా పడి డ్రైవర్? మృతి చెందాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా బిచ్కుందలో చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు బోల్తా పడి డ్రైవర్? మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన బిచ్కుంద సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు సైడ్‌వాల్‌ను ఢీకొని.. హైదరాబాద్? డిపో--1కు చెందిన ఎక్స్?ప్రెస్? బస్సు హైదరాబాద్? నుంచి బిచ్కుంద వెళ్తుండగా జుక్కల్? ఎక్స్?రోడ్? దాటి బిచ్కుంద సమీపంలో సైడ్?వాల్?ను ఢీకొట్టి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ఆంజనేయులు బస్సు కింద ఇరుక్కుని? అక్కడికక్కడే మృతి చెందాడు. పలువురికి గాయాలయ్యాయి. ప్రమాదం సమయంలో బస్సులో 13మంది ప్రయాణికులు ఉన్నారు. క్షతగాత్రులను బిచ్కుంద ఆస్పత్రికి తరలించారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ప్రయాణికులకు పరామర్శించారు. ప్రమాదం గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు అందించాలని డాక్టర్లను కోరారు. స్పాట్లో డ్రైవర్ మృతి. జుక్కల్ ఎమ్మెల్యే, దిగ్భ్రాంతి ఆర్టీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి బస్సు ప్రమాదంలో ఆర్టీసీ మంత్రి పొన్నం ప్రభాకర్? మాట్లాడుతూ.. బస్సు ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రమాద ఘటనపై ఆర్టీసీ ఎండీ, కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుతం పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆర్ఎం నేతృత్వంలో అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని, బాధితులకు అండగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# భర్త వద్దు.. ప్రియుడే ముద్దు : కొడుకు, ఆస్తులపై హక్కులు

**భార్య రాతపూర్వక హామీ**

**ఇది ఆమె వ్యక్తిగత నిర్ణయమా?**

**దాంపత్య జీవితంలో ఎదురైన పరిస్థితుల ప్రభావమా? లేక కొత్తగా ఏర్పడిన అనుబంధం ఆమె జీవితాన్ని పూర్తిగా మార్చేసిందా? అనే చర్చ సాగుతోంది.**



**నిజామాబాద్ జిల్లా మన దునియా: ప్రతినిధి: :**

భర్త వద్దు.. ప్రియుడే ముద్దు : కొడుకు, ఆస్తులపై హక్కులు వదులుకుంటానని భార్య రాతపూర్వక హామీ ఇది ఆమె వ్యక్తిగత నిర్ణయమా? దాంపత్య జీవితంలో ఎదురైన పరిస్థితుల ప్రభావమా? లేక కొత్తగా ఏర్పడిన అనుబంధం ఆమె జీవితాన్ని పూర్తిగా మార్చేసిందా? అనే చర్చ సాగుతోంది.కామారెడ్డి, లింగంపేట: పెళ్లి బంధం అంటే కేవలం ఇద్దరు వ్యక్తుల అనుబంధమేనా? పేగు పంచుకున్న బిడ్డతో ఉన్న బంధాన్ని కూడా ఒక్క నిర్ణయంతో తెంచుకోవచ్చా? జీవితంలో ఎదురైన మలుపులు మనిషిని ఇంతటి నిర్ణయం తీసుకునేలా చేస్తాయా? ఇప్పుడు తెలంగాణలోని కామారెడ్డి జిల్లా లింగంపేటలో వెలుగుచూసిన ఓ ఘటన ఈ ప్రశ్నలనే లేవనెత్తుతోంది.భర్తను కాదని ప్రియుడితోనే జీవిస్తానని ఓ మహిళ తీసుకున్న నిర్ణయం స్థానికంగా చర్చనీయాంశమైంది. అంతేకాదు.. ఇకపై తనకు భర్తతో ఎలాంటి సంబంధం లేదని, తన కొడుకు, ఆస్తులపై కూడా తనకు ఎలాంటి హక్కు లేదని పోలీసుల సమక్షంలో రాతపూర్వకంగా వెల్లడించడం మరింత ఆసక్తిని రేకెత్తించింది.

**16 ఏళ్ల వివాహ బంధానికి వీడ్కోలు..**

లింగంపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళకు సుమారు 16 ఏళ్ల క్రితం ఓ వ్యక్తితో వివాహమైంది. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. కొంతకాలం తర్వాత దంపతుల మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. ఇదే సమయంలో సుమారు మూడేళ్ల క్రితం అదే మండలంలోని ఓ తండాకు చెందిన వ్యక్తితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా సన్నిహిత సంబంధంగా మారినట్లు ఆమె పోలీసుల ఎదుట వెల్లడించినట్లు సమాచారం.

**ఒక్కసారిగా మారిన నిర్ణయం**

భర్తతో విభేదాల నేపథ్యంలో గతంలో వరకట్నం కేసు పెట్టి కోర్టు చుట్టూ తిరిగిన ఆమె.. ఇప్పుడు మాత్రం తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. భర్తతో ఇకపై సంసారం చేయబోనని, తనకు భర్త వద్దని, తాను ప్రియుడితోనే ఉంటానని పోలీసుల సమక్షంలో స్పష్టం చేసింది. తన ప్రియుడినే వివాహం చేసుకుని అతనితోనే జీవితాన్ని కొనసాగిస్తానని గ్రామస్థులు, పోలీసుల సమక్షంలో రాతపూర్వకంగా ఇచ్చినట్లు సమాచారం.

**కొడుకు.. ఆస్తులు కూడా వద్దు'**

ఈ ఘటనలో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్న అంశం ఏమిటంటే.. భర్తతో బంధాన్ని మాత్రమే కాకుండా.. తన కుమారుడితో ఉన్న పేగు బంధం, ఆస్తుల విషయంలోనూ వెనక్కి తగ్గుతానని ఆమె చెప్పినట్లు తెలుస్తోంది.తనకు కుమారుడిపై, ఆస్తులపై ఎలాంటి సంబంధం లేదని, తన పేరిట ఉన్న భూములు, ఇతర లావాదేవీలను భర్త పేరిట మార్చి ఇస్తానని పేర్కొన్నట్లు సమాచారం.ఒకవైపు 16 ఏళ్ల వైవాహిక బంధం.. మరోవైపు మూడేళ్లుగా ఏర్పడిన పరిచయం. ఈ రెండింటిలో ఒకదాన్ని ఎంచుకోవాల్సిన పరిస్థితిలో ఆమె తన నిర్ణయాన్ని స్పష్టంగా ప్రకటించడం స్థానికంగా చర్చకు దారితీసింది.

**భార్య భర్త కేసులోనూ రాజీకి సిద్ధమని వెల్లడి**

గతంలో భర్తపై పెట్టిన వరకట్నం కేసులోనూ రాజీ కుదుర్చుకుంటానని ఆమె తెలిపినట్లు సమాచారం. కేసును వెనక్కి తీసుకోవడంతో పాటు భర్తకు అనుకూలంగా కోర్టులో సాక్ష్యం చెబుతానని కూడా పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు భర్తతో విభేదాలు, కేసులు అంటూ సాగిన వ్యవహారం.. ఇప్పుడు పూర్తిగా మరో మలుపు తిరిగింది.

**భార్యాభర్తల బంధాలు ఇంత సులువుగా తెగిపోతాయా?**

భార్యాభర్తల మధ్య విభేదాలు రావడం కొత్త కాదు. ఒక దశలో ఏర్పడిన అనుబంధం మరో బంధాన్ని ప్రభావితం చేయడం కూడా జరుగుతూనే ఉంది. కానీ.. ఏళ్ల తరబడి కొనసాగిన దాంపత్య బంధాన్ని, తన బిడ్డతో ఉన్న పేగు బంధాన్ని సైతం వదులుకోవాలనే నిర్ణయం ఎంతటి భావోద్వేగ పోరాటం తర్వాత తీసుకున్నదన్నదే ఇప్పుడు ప్రశ్న. ఇది ఆమె వ్యక్తిగత నిర్ణయమా? దాంపత్య జీవితంలో ఎదురైన పరిస్థితుల ప్రభావమా? లేక కొత్తగా ఏర్పడిన అనుబంధం ఆమె జీవితాన్ని పూర్తిగా మార్చేసిందా? అనే చర్చ సాగుతోంది. ఏదేమైనా.. 'భర్త వద్దు.. ప్రియుడితోనే ఉంటా' అంటూ పోలీసుల సాక్షిగా రాతపూర్వకంగా చెప్పిన ఈ ఘటన లింగంపేటలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? గత కేసు పరిస్థితి ఏమిటి? ఆస్తుల బదలాయింపుపై చట్టపరమైన పరిణామాలు ఎలా ఉంటాయి? అన్నది వేచి చూడాల్సిందే.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం!

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ధ్వజం ఈ .రా ఫౌండేషన్ రాజశేఖర్‌పై బిఆర్ఎస్ నేతల విమర్శలు. ఆలూరు మండల్ ఆలూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వారం రోజులు కార్యక్రమాలు భాగంగా,అన్ని నియోజకవర్గంలో పలు కార్యక్రమంలో నిర్వహించలంటూ కోరారు, కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చి వెయ్యి రోజులు గడిచిన సందర్భంగా బిఆర్ఎస్ ఆర్మూర్ నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఆలూరు మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో కార్యక్రమంలో నిర్వహించబడినది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న అర్మూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే: బిఆర్ఎస్ పార్టీ జీవన్ రెడ్డి.నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలో తెరాస నిరసన ధర్నా : కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం! ఆర్మూర్ : కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం! ఆర్మూర్ : కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ధ్వజం ఈ .రా ఫౌండేషన్ రాజశేఖర్‌పై బిఆర్ఎస్ నేతల విమర్శలు. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం! ఆలూరు మండల్ ఆలూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వారం రోజులు కార్యక్రమాలు భాగంగా,అన్ని నియోజకవర్గంలో పలు కార్యక్రమంలో నిర్వహించలంటూ కోరారు, కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చి వెయ్యి రోజులు గడిచిన సందర్భంగా బిఆర్ఎస్ ఆర్మూర్ నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఆలూరు మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో కార్యక్రమంలో నిర్వహించబడినది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న అర్మూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే: బిఆర్ఎస్ పార్టీ జీవన్ రెడ్డి. ఆలూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్మూర్ నియోజక మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారం రాకముందు, ఇప్పుడున్న ప్రధానమంత్రి మన ఆర్మూర్లో అంబేద్కర్ చౌరస్తా వద్ద, ఆర్మూర్ సిద్దుల గుట్ట సాక్షిగా, మా వినయ్ రెడ్డిని గెలిపియండి. నేను అభివృద్ధి చేస్తానని, మాకి ఇవ్వడం జరిగింది, కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చి 1000 రోజులు గడిచిన గాని, నియోజవర్గ ప్రజలకు ఎవరికీ ఏం రాలేదు, విద్యార్థులకు స్కూటీలు ఇస్తానన్నారు, మహిళలకు తులం బంగారం ఇస్తున్నాడు, రైతులకు యాప్ ద్వారా యూరియా ఇస్తానంటూ మోసం చేస్తున్నాడు, రైతులకు న్యాయం జరగాలంటే యాప్ ని వెంటనే తొలగించాలి, ఆధార్ కార్డు ద్వారా వెంటనే ఇవ్వాలంటూ, వెయ్యి రోజులు గడిచిన గాని, ఎలాంటి అభివృద్ధి లేదు, 1000 అప్పులు, లక్ష కోట్ తప్పులు మాట్లాడుతూ ఇంకా నడిపిస్తూనే ఉన్నావు, మా వృద్ధులకు, వికలాంగులకు 6000 పెన్షన్ ఇస్తానని ఇవ్వకుండా మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ, రానున్న రోజుల్లో మా ప్రభుత్వం వస్తది, మా ముఖ్యమంత్రి ఉంటాడు, అంటూ మా నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. నందిపేట్ మండల అధ్యక్షులు : ఆలూరు గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ పార్టీ,తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నందిపేట్ మండల అధ్యక్షుడు మన నియోజవర్గానికి బిఆర్ఎస్ పార్టీ నుంచి ఒక జోకర్ - లోఫర్, నేను అనగా ఈ.యర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజశేఖర్ సీ.ఏ. గా వచ్చే అసెంబ్లీ ఎన్నికలో ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ నుంచి బడిలో దిగుతున్నానంటూ, సోషల్ మీడియాలో, వాట్సప్ గ్రూపుల్లో బి ఆర్ఎస్ పార్టీ సింబల్ పెడుతూ తన ఒక్క ఫోటోతో డిజైన్ చేస్తూ చెక్కర్లు కొడుతున్నాయి.



# శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గుమ్మడిదొడ్డి గ్రామంలో ఘనంగా నిర్వహించారు

**మన దునియా, వాజేడు, సెప్టెంబర్ 4**






ములుగు జిల్లా వాజేడు మండలంలో నీ గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీలో ఉట్టిగొట్టే పండుగ ఈ కార్యక్రమంలో పిల్లలు శ్రీకృష్ణ వేషాధారణకు స్వయానా శ్రీకృష్ణుడే దిగివచ్చి నట్టు బాల బాలికలు చక్కటి అనుభూతిని కలిగించారు సందర్భంగా చాలా గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఉట్టిగొట్టే పండుగలు గ్రామాల్లోని ప్రజల ఒదరూ ఉత్సాహంగా కార్యక్రమాన్ని ముందుండి నిర్వహించారు గుమ్మడిదెడ్డిలో సర్పంచ్ భరత కుమార్ ఆ గ్రామంలో ఉట్టి గొట్టే కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వహి ంచారు చంద్రుపట్లలోని శ్రీకృష్ణుని వేషాధారణలు వేసి ఘనంగా ఆటపాటలు నిర్వహించారు

# బి ఆర్ ఎస్ వంటా వార్పు కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు





**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ మండల కేంద్రం లో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వంటవార్పు కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో టెంట్ పర్మిషన్ లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు దీంతో కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది ప్రజలు కూర్చోడానికి కనీసం టెంట్ వెయ్యకుండా అడ్డుకుంటారా అంటూ మాజీ ఎమ్మెల్యే సురేందర్ పోలీసులతో వాగ్వివాదం చేశారు. ధర్నా కోసం టెంట్ కూడా పర్మిషన్ ఇవ్వనందుకు నిరసన గా లింగంపేట్ మండలం కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహం ఎదురుగా కూర్చొని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ నిరసన అమల్లో రేవంత్ ప్రభుత్వం విఫలం: అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి వచ్చాక మహిళలు విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందని ఎల్లారెడ్డి, మాజీఎమ్మెల్యే సురేందర్ అన్నారు ఎన్నికలవేళ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను చూపిస్తూ ఎన్నికల రేవంత్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క ఇచ్చిన హామీలు వీడియో క్లిప్పింగ్లను ఎల్ఈడి స్క్రీన్ పై ప్రదర్శించి ఎండ కట్టారు అనంతరం మహిళలతో కలిసి పాల్గొన్నారు ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పిన సర్కార్ ఇప్పటికే వరకు ఒక రూపాయి ఇవ్వలేదని గడిచిన సమయానికి లెక్క కడితే ఒక్కొక్క మహిళకు 82,500 బాకీ పడిందని తెలిపారు. పింఛన్ 4000 పెంచుతామని చెప్పి దారులకు66,000 బాకీ పడిందన్నారు రేవంత్ గవర్నమెంట్ ఫెల్యూర్ బంగారం ఈ మాయ కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం మాట తప్పారని నియోజవర్గంలోనే 5000 మందికి లబ్ధిదారులకు దానికోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.

# 'బేబీ' జోడీ రిపీట్.. ఆకట్టుకుంటున్న 'ఎపిక్' ట్రైలర్

బ్లాక్‌బస్టర్ హిట్ 'బేబీ' తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న కొత్త చిత్రం 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్'. యూత్‌ఫుల్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను చిత్రబృందం శుక్రవారం విడుదల చేసింది. '90ం' వెబ్ సిరీస్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఆదిత్య హసన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి.ట్రైలర్‌ను బట్టి చూస్తే, ఈ సినిమా లండన్ కాలేజీ నేపథ్యంలో సాగే ఓ అందమైన ప్రేమకథ అని స్పష్టమవుతోంది. ప్రేమ, స్నేహం, భావోద్వేగాలు, జీవితంలోని మలుపులతో కథనం సాగనుంది. "ఒక ప్రేమకథ.. ఎన్నో భావోద్వేగాలు.. పూర్తికాని ఓ అధ్యాయం" అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దినట్టు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ఆనంద్, వైష్ణవి మధ్య కెమిస్ట్రీ మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది. వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలకు శ్రోతల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



మన దునియా
RNI Number
TT TT /2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

# 7 ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం’






**నేను రానయ్యో సర్కార్ ధావకా నాకు**
**అడ్రస్ లేని..”**
**ఆసుపత్రి అభివృద్ధి కమిటీ**
**పేద ప్రజలను పట్టించుకోని ప్రజాప్రతినిధులు**
**కలెక్టర్ ఒకసారి ప్రభుత్వ ఆస్పటల్ విజిట్ చేయండి**
**ఎంపీ, ఎమ్మెల్యేలకు తీరికే లేదట మొక్కుబడిగా కూడా జరగని మీటింగ్లు**

**నిజామాబాద్ జిల్లా : మన దునియా ప్రతినిధి:**

వేలాది మంది పేద ప్రజల వైద్యసేవల కోసం అందుబాటులోకి వచ్చిన గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సవాలక్ష సమస్యలతో సతమతం అవుతుంది. ప్రతికూల పరిస్థితులు అధిగమించి వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రి నిర్వహణ కోసం ఏర్పాటైన అభివృద్ధి కమిటీ అడ్రస్ లేకుండాపోయింది. కనీసం ఆరు మాసాలకోసారైనా సమావేశం కావాల్సిన ఈ కమిటీ ఏళ్ల తరబడిగా కొలువు దీరలేకపోతుంది. 25 మంది సభ్యులున్న ఈ కమిటీలో ఇద్దరు ఎంపీలు ముగ్గురు ఎమ్మెల్యేలున్నారు. సాక్ష్యాత్తు జిల్లా కలెక్టర్ చైర్మన్ వైద్య విద్యాశాఖ డైరెక్టర్ వైస్ చైర్మన్ ఉన్నారు. మిగితా వారంతా సభ్యులుగా ఉన్నారు. కానీ అభివృద్ధి కమిటి ఎందుకు క్రమం తప్పకుండ భేటీ కావడం లేదనేది ఎవ్వరు? స్పష్టత ఇవ్వడం లేదు. ప్రజాసేవలో తరిస్తున్నామని బీరాలు పలికే ఎంపీలు ఎమ్మెల్యేల్లో సైతం ఈ సమావేశాల ధ్యాస లేకుండా పోయింది. మెడికల్ కాలేజీ మా వల్లే వచ్చిదంటూ తరుచు బాకాలు ఊదే నేతలు సైతం మీటింగ్లు పెట్టాలని ఎందుకు ఆఫీసర్లను పురమాయించలేకపోతున్నారు. పాలనా వ్యవహారాల్లో పెత్తనం చెలాయించే ప్రజా ప్రతినిధులు ధర్మాసుపత్రి దుస్థితిపై తమకేమి సోయే లేదన్నట్లుగా ఉంటున్నారు. మెడికల్ కాలేజీలో ఈవెంట్లకు వెళ్లి బిల్డప్లు ఇచ్చే వారూ అభివృద్ధి భేటీలు లైట్ తీసుకుంటున్నారు. మెడికల్ కాలేజీకి ఈ ఆసుపత్రి అనుబంధంగా ఉండడం వల్ల వైద్య నిపుణులు అందుబాట లో ఉన్నారు. అనేక అధునాత వైద్య పరికరాలు సైతం ఎప్పుడో సమకూరాయి. అయినప్పటికీ ఆసుపత్రికి వచ్చే రోగులకు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. పరిశుభ్రంగా ఉండకపోవటం. మరుగుదొడ్లు నీట్ గా ఉండకపోవడం త్రాగునీటి సమస్య.? ఆసుపత్రి కార్యనిర్వహణ సంక్లిష్టంగా మారింది. ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు తమకేమి అభివృద్ధిపై సమీక్షించి నిర్ణయాలు తీసుకునే బాధ్యత ఉన్నా.. ఆ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం గమనార్హం. హాస్పటల్ రోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన తమకు సరైన వైద్యం అందటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మలేరియా జ్వరంతో పల్లెల నుండి పట్టణాల దాకా సర్కార్ దావఖానకు వెళ్లాలంటే భయం భయంగా ఉంటుందని రోగులంటున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి మంచి మెరుగైన సదుపాయాలు కల్పించాలని రోగులు కోరుతున్నారు.




# సుమంత్ ‘మహేంద్రగిరి వారాహి’ నుంచి ‘ది రేజ్ ఆఫ్ వారాహి’ లిరికల్ సాంగ్ రిలీజ్




**సుమంత్ ‘మహేంద్రగిరి వారాహి’ చిత్రం నుంచి కొత్త పాట విడుదల**
**సాంగ్‌ను లాంచ్ చేసిన నాగ చైతన్య**
**అనూప్ రూబెన్స్ సంగీతం అద్భుతంగా ఉందంటూ ప్రశంస**
**సెప్టెంబర్ 11న థియేటర్లలోకి రానున్న సినిమా**

హీరో సుమంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘మహేంద్రగిరి వారాహి’. ఈ సినిమాలోని కీలకమైన ‘ది రేజ్ ఆఫ్ వారాహి’ గీతాన్ని యువ కథానాయకుడు అక్కినేని నాగచైతన్య విడుదల చేశారు. సోషల్ మీడియా వేదికగా ఈ పాటను లాంచ్ చేసిన చైతన్య, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్‌పై నాగచైతన్య ప్రశంసలు కురిపించారు. వారాహి తత్వాన్ని అద్భుతంగా ఆవిష్కరించేలా అనూప్ అత్యంత శక్తిమంతమైన సంగీతాన్ని అందించారని కొనియాడారు. తన సోదరుడు సుమంత్ తో పాటు దర్శకుడు సంతోష్ జాగర్లపూడికి, నిర్మాతలు లక్ష్మణ్, కాళీపు మధులకు ఈ సందర్భంగా ఆయన ఆల్ ది బెస్ట్ చెప్పారు. ప్రస్తుతం ఈ పాట యూట్యూబ్‌లో విశేష ఆదరణ పొందుతోంది. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. ‘మహేంద్రగిరి వారాహి’ చిత్రాన్ని ఈ నెల 11న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది.

# చిరంజీవి ‘కాకా’.. సెప్టెంబర్ 7 నుంచి హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘కాకా’ సినిమా షూటింగ్‌పై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ సెప్టెంబర్ 7 నుంచి హైదరాబాద్?లో ప్రారంభం కానున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. చిరంజీవి సహా ప్రధాన తారాగణం పాల్గొనే ఈ షెడ్యూల్ సుదీర్ఘంగా, అత్యంత కీలకమని చిత్రబృందం తెలిపింది. ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ సోషల్ మీడియా వేదికగా, “‘కాకా’ సెప్టెంబర్ 7 నుంచి మళ్లీ యాక్షన్‌లోకి దిగుతోంది. మెగాస్టార్ చిరంజీవి గారు, ప్రధాన తారాగణం పాల్గొనే సుదీర్ఘమైన, కీలకమైన షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది” అని పోస్ట్ చేసింది. దీంతోపాటు సినిమాను 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మరోసారి స్పష్టం చేసింది. ఇటీవలే చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ‘కాకా’ టైటిల్ టీజర్?కు అద్భుతమైన స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో చిరంజీవి రావులపాలెంలోని ‘అమ్మాజీ ఆక్వా ఇండస్ట్రీస్’లో సూపర్?వైజర్ సత్యంగా కనిపించారు. రొయ్యల చెరువులో పడిపోయిన తాళం చెవిని ఒక భారీ విద్యుదయస్కాంతంతో బయటకు తీయగా, దానితో పాటు తుపాకులు, ఇతర ఆయుధాలు రావడం టీజర్‌పై ఆసక్తిని పెంచింది. తాళం చెవికి ఉన్న ‘ఐ లవ్ డాడ్’ కీచైన్ సినిమాలో బలమైన భావోద్వేగ అంశం కూడా ఉందని సూచించింది. సినిమా వర్గాల నుంచి వస్తున్న సమాచారం ప్రకారం, ఈ చిత్రంలోని ఇంటర్వెల్ యాక్షన్ సీక్వెన్స్ అద్భుతంగా ఉండబోతోందని తెలుస్తోంది. ఇటీవల చిత్రీకరించిన ఈ ఫైట్, సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, యాక్షన్, ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అంశాలు సమపాళ్లలో ఉన్నాయని చిత్రబృందం నమ్మకంతో ఉంది. ఇప్పటికే ఫస్టాఫ్ ఎడిటింగ్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. ఈ భారీ చిత్రంలో అనశ్వర రాజన్, నివేదా పేతురాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వచ్చిన ‘వాల్తేరు వీరయ్య’ బ్లాక్‌బస్టర్ విజయం సాధించడంతో ‘కాకా’పై అభిమానుల్లో, సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.



# ఓ నర్స్ దారుణ హత్య..!

**150 మంది ప్రియుళ్లు.. కండమ్స్ గుట్ట..**
**హత్య వెనుక విస్తుపోయే నిజాలు!**

**మన దునియా,తమిళనాడు:సెప్టెంబర్ 04**

తమిళనాడులోని తేనీ జిల్లా పప్పమ్మల్‌పురంలో జరిగిన ఓ హత్య కేసు దర్యాప్తు పోలీస్ అధికారులనే దిగ్భ్రాంతికి గురిచేయడమే కాకుండా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఓ సాధారణ నర్స్ హత్య వెనుక దాగి ఉన్న రహస్యాలు, అక్రమ సంబంధాల నెట్వర్క్ వెలుగులోకి రావడంతో స్థానికులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. 2021లో జరిగిన ఈ సంచలన హత్యకేసు అప్పట్లో సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీసింది. అప్పట్లో సంచలనం సృష్టించిన ఈ ఘటన వివరాలు ఇలావున్నాయి. తమిళనాడు రాష్ట్రం తేనె జిల్లా అండిపట్టి సమీపంలోని పప్పమ్మల్‌పురానికి చెందిన సురేష్ దిండిగుల్‌లో క్యాటరర్‌గా పనిచేస్తుండేవాడు. అతని భార్య సెల్వి అండిపట్టి ప్రభుత్వ ఆస్పత్రిలో సీనియర్ నర్సుగా పనిచేసేది. వీళ్లకు ఓ పాప, బాబు ఉన్నారు. సురేష్, సెల్వి మధ్య విభేదాలు రావడంతో ఇద్దరూ విడిపోయారు. భర్తతో విడిపోయిన అనంతరం సెల్వి అండిపట్టిలో ఓ ఇల్లును అద్దెకు తీసుకుని ఒంటరిగా నివసించేది. ఈ క్రమంలో 2021, నవంబర్ 24న ఆమె తన ఇంట్లోనే దారుణంగా హత్యకు గురైంది. పోలీసులకు ఈ ఘటన గురించి సమాచారం అందిన వెంటనే అక్కడికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ఆధారాల కోసం పోలీసులు ఇల్లు మొత్తం వెతకగా.. అక్కడ లభించిన 500 హై క్వాలిటీ కండోమ్స్ చూసి అవాక్కయ్యారు. ఓ మహిళ ఇంట్లో ఇన్ని కండోమ్స్ ఎందుకు ఉన్నాయనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేయగా అసలు నిజాలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో పోలీసులు సెల్వి కాల్ డేటా, ఫోన్ కాంటాక్ట్స్‌ను పరిశీలించగా.. దాదాపు 300 నంబర్లు లభించాయి. అందులో చాలా మంది మగాళ్లతో ఆమె అఫైర్ నడిపినట్లు తేల్చారు. ఆ కాంటాక్ట్స్ లోని 150 మంది మగాళ్లతో ఆమె ఎప్పటికప్పుడు టచ్ లో ఉంటూ వారితో శృంగారం చేసేదని విచారణలో తేలింది. ఆమెతో వివాహేతర సంబంధం నడిపిన వారిలో ప్రముఖులు చాలా మంది ఉన్నట్లు తెలిసి పోలీసులు విస్తుపోయారు. వీరిలో వైద్యులు, పోలీసులు, ఆటో డ్రైవర్లు, ప్రముఖులు ఉన్నట్లు గుర్తించారు. వీరందిరితోనూ ఆమె క్రమం తప్పకుండా సంబంధాలు కొనసాగించేందుకు ఈ స్థాయిలో కండోమ్స్ సిద్ధం చేసుకున్నట్లు విచారణలో తేలింది. కేసు దర్యాప్తులో భాగంగా.. కంబం ప్రభుత్వాస్పత్రి పనిచేసే రామచంద్రప్రభు అనే వ్యక్తిపై పోలీసులకు అనుమానం వచ్చింది. విచారణకు హాజరుకావాలని సమన్లు జారీ చేసిన మరుసటి రోజే అతను విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో పోలీసుల దృష్టి అతనిపై మరింత బలంగా పడింది. గతంలో వీరిద్దరూ ఒకే ఆస్పత్రిలో పనిచేసిన సమయంలో పరిచయం ఏర్పడి ఎఫైర్ కు దారితీసింది. హత్య జరిగిన రోజు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా.. రామచంద్రప్రభు సెల్వి ఇంటికి వచ్చి వెళ్లినట్లు స్పష్టమైంది. అంతే కాకుండా అదే రోజు సాయంత్రం సెల్వి బంగారు గొలుసును అతను ఓ తాకట్టు దుకాణంలో కుదవపెట్టినట్లు ఆధారాలు దొరికాయి. ఫోరెన్సిక్ నివేదికలోనూ ఘటనా స్థలంలో దొరికిన ఫుట్ ప్రింట్స్ రామచంద్ర ప్రభువేనని తేలింది. హత్యకు అసలు కారణం ఇదే..: రామచంద్రప్రభు భార్యను విచారించగా.. తన భర్త సెల్వికి లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చాడని తెలిసింది. ఆ డబ్బు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగిందని.. ఆ కోపంతోనే ఆమెను హత్య చేసి ఉంటాడని పోలీసులు నిర్ధారించారు. అరెస్ట్ భయంతోనే అతను ఆత్మహత్య చేసుకున్నాడని స్పష్టమైంది. ఈ దారుణ హత్య వెనుక ఉన్న హంతకుడిని తేల్చడంతో పాటు ఆమె వల్ల నష్టపోయిన అనేక కుటుంబాల గుట్టును ఈ కేసు విచారణ బయటపెట్టింది. దాదాపు ఏడాది పాటు సాగిన ఈ కేసు విచారణలో ఎట్టకేలకు పోలీసులు అసలు హంతకుడు ఎవరో తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com